కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 4 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 59, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## నేడు ఏపీ కేబినేట్ భేటీ

**అమరావతి జూన్ 3(నిఘా న్యూస్)**




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం ..మిగతా 2లో

# 18 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఐపీఎల్‌లో ఆర్సీబీకి తొలి టైటిల్



అహ్మదాబాద్: ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ తొలి టైటిల్ సాధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ (61బీ 30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సులు) పోరాడినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. పంజాబ్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ (39బీ 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26), ప్రియాంశ్ ఆర్య (24), నేహల్ వధేరా (15) పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2, కృనాల్ పాండ్య 2, హేజిల్‌వుడ్, రొమారియో షెఫర్డ్, యశ్ దయాళ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.





## బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటాము

**దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం**

**తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ జూన్ 3 (నిఘా న్యూస్)**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశా మన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు ..మిగతా 2లో

# చంద్రబాబు పాలనలో... తీర్పులిస్తున్న పోలీసులు

**చంద్రబాబుపై 24 కేసులు, ఆయనను నడిరోడ్డుపై కొడతానంటే ధర్మమేనా: జగన్**

- నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది
- చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగి పోయింది
- కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి
- నేటి వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి
- తెనాలి పర్యటనలో వైసీపీ అధినేత జగన్ విమర్శలు



**గుంటూరు జూన్ 3(నిఘా న్యూస్)**

కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ ..మిగతా 2లో



## గంజాయి బ్యాచ్‌ను పరామర్శించిన జగన్

**రాజకీయపరంగా ఆత్మహత్యతో సమానం**

**దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ**

**ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు** 2



## ప్రతి లబ్ధిదారునికి... ఉచితంగా రెండు గేదెలు

**మహోన్నత ఆశయంతో**

**ఇందిరా డెయిరీ ఏర్పాటు: డిప్యూటీ సీఎం**

2



## తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

**అప్పీల్‌కు వెళ్లే యోచనను**

**విరమించుకున్న ప్రభుత్వం**

## వర్షాకాల సన్నద్ధతపై రేవంత్ సమీక్ష

**24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్**

**వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు**

**హైదరాబాద్ జూన్ 3 (నిఘా న్యూస్)**



అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి ..మిగతా 2లో

## మిస్ వరల్డ్ పోటీలపై... హరీష్ రావు తప్పుడు ప్రచారం

**మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసింది** 2

**భారాస ఆరోపణలపై చర్చకు సిద్ధం : మంత్రి జూపల్లి**

## ట్రంప్ ఫోన్‌తో... మోడీ సరెండర్

**ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్**

**బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు చిన్నపాటి ఒత్తిడిని తట్టుకోలేరు**

**గాంధీ నెహ్రూ సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారు**

**కాల్పుల విరమణకు ఎవరూ మధ్య వర్తిత్వం చేయలేదని కేంద్రం స్పష్టం**

**ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ విమర్శలు**

**భోపాల్ జూన్ 3 (నిఘా న్యూస్)**



ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ ..మిగతా 2లో

## త్వరలో ఏపీ లాజిస్టిక్ హబ్ ఏర్పాటు



ఏడాదిలోగా మరో రెండు పోర్టులు.. చంద్రబాబు సమీక్ష 2

# చంద్రబాబు పాలనలో తీర్పులిస్తున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి...

రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న



కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా,ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా ఇది ధర్మమేనా పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలపై...
## హరీష్ రావు తప్పుడు ప్రచారం

హైదరాబాద్ జూన్ 3 (నిఘా న్యూస్)

మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలుచేయడం సరికాదన్నారు. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా అని సవాల్ విసిరారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్ జూన్ 3(నిఘా న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

## నేడు ఏపీ కేబినేట్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

తెలపనుంది. ఇక హెచ్‌వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోదించనుందని తెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి అమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీలో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## దేశానికి ముప్పుగా మారిన మేధో వలసలు

హైదరాబాద్ జూన్ 3 (నిఘా న్యూస్)

అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడిరచారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉ ద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డల్లాస్ లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

అమరావతి జూన్3 (నిఘా న్యూస్)

తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ- కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

## గంజాయి బ్యాచ్‌ను పరామర్శించిన జగన్

అమరావతి జూన్ 3 (నిఘా న్యూస్) నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణం రాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన విలేడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా, నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేవిరీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడిరచారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు.

## త్వరలో ఏపీ లాజిస్టిక్ హబ్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. తొలిదశలో కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఉ ండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లు: మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉ ప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. పీపీపీ విధానంలో అభివృద్ధి: రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని సీఎం అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు.

## వర్షాకాల సన్నద్ధతపై రేవంత్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటాము

మొదటి పేజీ తరువాయి...

చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు ఏపీ అధికారులను ప్రశ్నించగా వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అంశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## ప్రతి లబ్ధిదారునికి...
## ఉచితంగా రెండు గేదెలు

### మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు: డిప్యూటీ సీఎం

మధిర జూన్ 3(నిఘా న్యూస్)

మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని,అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి,డిఆర్డీవో, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ,ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని,సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని,అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను ఆదేశించారు.గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మొవ్వ కళాశాల ప్రిన్సిపల్

### విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించండి

### ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



**మొవ్వ, జూన్ 3 (నిఘా న్యూస్):** మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలను విలువలతో కూడిన కళాశాలగా నడిపిస్తూ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా సూచించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మంగళవారం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో కలిసి పామర్రు కార్యాలయంలో శాసనసభ్యుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన ప్రభుత్వ కళాశాలలో మొవ్వ ప్రథమ స్థానంలో నిలుస్తోందని, ఆ ఫలితాలు గతంలో మాదిరిగా రాష్ట్రస్థాయికి ఎదిగటానికి మరింత పట్టుదలతో కృషి సల్పాలని అధ్యాపకులను కోరారు. ఈయనతో పాటు అధ్యాపకులు టి.శ్రీనివాసరావు, ఏ.వాసు బాబు, ఆనంద్ నారాయణ, ఆర్ విజయ భేరి, మోహన్, కళాశాల పర్యవేక్షకులు ఐ.రాంబాబు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో విత్తన ఉత్పత్తికి శ్రీకారం




**నిజాంపేట్, జూన్ 3(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా రైతు వేదికలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ప్రోత్సహించేందుకు రైతు వేదికలో సన్న రకం వడ్లు కేఎన్ఎం (1638) రకానికి చెందిన 10 కిలోల బస్తాలను రైతులకు అందజేశారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు రైతులను ఎంపిక చేసి రైతులకు ఉచితంగా వడ్ల బస్తాలను అందజేశారు. అలాగే నామమాత్రపు ఖర్చుతో బస్తాకు 50రూపాయల పారి తోషికం తీసుకొని రైతులకు విత్తనాలు అందజేశారు. అనంతరం ఏవో ఆసియా బేగం మాట్లాడుతూ రైతులు స్వయంగా ఉత్పత్తి చేసుకొని అదే గ్రామంలో ఇతర రైతులకు విత్తనాలు సరఫరా చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలానికి ఒక శాస్త్రవేత్తను కేటాయించారు. పంట కాలములో రైతు పొలాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ విస్తరణ అధికారి వంశి వర్ధన్ ఏఈఓ వంశీకృష్ణ డాక్టర్ బాలాజీ నాయక్ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టులు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**పెబ్బేరు, మే 3 (నిఘా న్యూస్):** కరాటేతో విద్యార్థులు,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శ్రీ రంగాపురం పోలీస్టేషన్లో హెూంగార్డ్గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కరాటే విద్యార్థులకు బెల్టుల అందజేసారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి నైపుణ్యాలు జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక, సామాజిక నైపుణ్యాలను మెరుగు పరచగలవని తెలియజేసారు.ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమాన్ని పోలీస్ డిపార్ట్ మెంట్ నందు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హెూంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్,క్లూస్ టీం ఎస్సై,రవి సాగర్,శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హెూంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో బిఆర్ఎస్ రక్తదాన శిబిరం

### ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**హబ్సిగూడ, జూన్ 3 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ బస్టాండ్ వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో బానసంచ కాల్చి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ టీఎస్ ఎం ఎస్ ఐ డి సి ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ చైర్మన్ లేబర్ వెల్ఫేర్ బోర్డు దేవేందర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ తెలంగాణ ఫుడ్ కమిషన్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ చైర్మన్ తెలంగాణ షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బి.వి చారి, గంధం నాగేశ్వరరావు, పిట్టల నాగరాజు, సోమిరెడ్డి, షేక్ అబ్బు బాబా, యాదమ్మ, నరేందర్ రాజు, రాజ్యలక్ష్మి, దినేష్, ఖదీర్, పాశు బాయ్, హరీష్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మోసపోయిన

# ఉద్యమకారులు



- ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఉత్తవేనా..!
- కోటి రూపాయలు అందుకొన్నవారు కూడ నోరు మెదక పోవడం దారుణం
- ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి

**జవహర్‌నగర్, జూన్ 3 (నిఘా న్యూస్):** ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను, వారి కుటుంబాలను విస్మరించడాన్ని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలన్నికూడ, ఎన్నికల హామీలేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులపట్ల అనుసరించిన విధానాన్నే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ తమ ద్వంద్వనీతిని అనుసరిస్తున్నది ఆరోపించారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న తెలంగాణ ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని, అవకాశవాద రాజకీయాలను తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణ ఉద్యమకారులు మరోసారి మోసపోయారని గుర్తుచేశారు. గత పదిసంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తమ అనునయులకు పెద్ద పీట వేసినట్లుగానే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ తమ అనునయులకు మాత్రమే నగదు పురస్కారాలు, సంక్షమ ఫలాలను అందజేస్తున్నదని మండిపడ్డారు. గత కొన్ని నెలలుగా తొలి, మలి దశలో అన్నిరకాలుగా నష్టాలను చవిచూసిన ఉద్యమ కారుల త్యాగాలకు న్యాయమైన, ప్రజాస్వామికమైన గుర్తింపును కోరుకుంటున్నారని అన్నారు. అందులో బాగంగానే మంత్రులకు, అధికారులకు ఎన్నో విజ్ఞప్తి పత్రాలు, నిరసన దీక్షలు లాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారని అన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వారితో చర్చలు, సమీక్షలు జరిపి, ఉద్యమ కారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెట్టిన ప్రతిపాదనలు గుర్తించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తిచూపి, అప్పటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి తోపాటు, పార్టీ పెద్దలకు తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమ కారుల పక్షాన నిలబడేటట్లు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణమైన టియుజేఏసి, తెలంగాణ ప్రజలు, ఉద్యమ కారుల ప్రయోజనాల కోసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. వారి ఆశలను అడిఆశలు చేశారని అన్నారు. ఇది తెలంగాణ ఉద్యమకారులనే గాక, అమరులను, వారి త్యాగాలను అవమానించడమేనని స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి కాదు, కొందరకే అన్నట్లుగా పాలకులు వ్యవహారించడం దోపిడీ, అసమానతలను పెంచి పోషించడమే నని గుర్తుచేశారు. ఇలాంటి క్రమంలో కవులు, కళాకారుల పేరున ప్రకటించిన కోటి రూపాయల నగదు పురస్కారాలు అందుకున్న వారైన, కనీసం తెలంగాణ ఉద్యమకారుల పక్షాన సంక్షేమ బోర్డుకు డిమాండ్ చేయకపోవడం వారి నైతికతకు మాయనిమచ్చ అని గుర్తుచేశారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలుస్తుందో, నిలవదో కానీ ముందుగా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వాన్ని గద్దె దింపినట్లుగానే, రాబోయే రోజుల్లో అలాంటి చేదు అనుభవాలను తెలంగాణ ఉద్యమకారులు, వారి కుటుంబాల నుండి చవిచూడవలసి ఉంటుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ షావలి హెచ్చరించారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు అనుకూలంగా ప్రకటన రాబోతుందని, టియుజేఏసి నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సోషల్ మీడియాలో బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ఉద్యమ ఫోరం ఇప్పటికైన తమకున్న భ్రమలను వదులుకొని, టియుజేఏసితో కలిసి సంఘటితంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకు ఐక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



### రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి

పెబ్బేరు, జూన్ 3 (నిఘా న్యూస్): విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల రైతులకు కంచిరావుపల్లి గ్రామంలోని రైతు వేదిక దగ్గర విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల సాగులో నాణ్యమైన విత్తనం పాత్రను గుర్తించి జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే ఒక పథకాన్ని ప్రారంభించిందని,ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో ప్రతి గ్రామానికి విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విత్తనాలు సాగు చేసిన రైతులు రెండు మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చునని ఎంపిక చేయబడిన రైతులకు ఎప్పటి కప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వబడుతాయని తెలిపారు. వడ్లు పచ్చజొన్న విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ అధికారి షేక్ మున్న,పాలెం శాస్త్రవేత్త శ్రీరామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,దమాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, గంధం రంజిత్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు బాలగౌడు, రాములు, సోమన్న, భాస్కర్, ఏఈఓలు చక్రవర్తి, ఆంజనేయులు, రజిత తదితరులు పాల్గొన్నారు.




## భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

### పెబ్బేరులో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

### పెబ్బేరు తహసిల్దార్ మురళి గౌడ్

**పెబ్బేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెబ్బేరు తహసిల్దార్ మురళి గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు. మండలంలోని మంగళవారం అయ్యవారిపల్లి, జనుంపల్లి గ్రామాల్లో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో పడుతున్న భూ ఆధార్‌పై ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి స్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు,ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నందకిషోర్,ఆర్ఐ రాఘవేంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్‌లు సురేష్, మదన్ మోహన్,వంశీ, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం జాగ్రత్తలపై స్పెషల్ డ్రైవ్




### చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత

**చిలుకానగర్, జూన్3 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు వర్షాకాల శానిటేషన్, ఎంటమాలజీ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత మంగళవారం ప్రారంభించారు. చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ముందస్తు వర్షాకాల శానిటేషన్, ఎంటమాలజీ ప్రత్యేక డ్రైవ్‌లో శానిటేషన్ డి.ఈ. చందన, ఏ.ఈ. నరేష్ రెడ్డి శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలలో బస్తీలలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా శానిటేషన్ సిబ్బంది ద్వారా అన్ని వ్యర్థ పదార్థాలను డిస్మెంటల్ లను శుభ్రపరిచే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని అదే విధంగా ప్రతి ఇంటిలో వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా ఎంటమాలిజ డిపార్ట్మెంట్ ద్వారా అన్ని రసాయనాలు పిచికారి చేయడం జరుగుతుందని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈ డ్రైవ్ ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్ రెడ్డి, బలరాం, జిల్లాల ప్రవీణ్, శ్యామ్ మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి, సుందర్, ఉపేందర్, సంతోష్ రెడ్డి, పాండు, స్వామి యాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

### డీఈఓ, డిఐఈఓ అధికారులకు టియుడబ్ల్యూజే (ఐజేయు)వినతి




**పెబ్బేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్య సంస్థలలో ఉచిత విద్యను అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ, డిఐఈఓ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, పాత్రికేయులు ఊషన్న మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కలిసి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి వినోద్ కుమార్ ను కలిసి ప్రవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

## పశువుల అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీ తనిఖీలు

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్, జూన్3 (నిఘా న్యూస్):** నగరంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్, వడ్డేపల్లి, ముగ్దంపూర్, వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు.చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. బారికేడింగ్‌ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. అలాగే, రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్, ఎల్.ఈ.డి. బ్యాటరీ వంటి పరికరాలను రాత్రి సమయాలలో తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ప్రతి భారీ, అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. చెక్ పోస్టుల తనిఖీల అనంతరం, పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ, మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరాతీశారు. డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి నమోదు తీరు, సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి, పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## దుర్శేడ్‌లో రెవెన్యూ సదస్సు ప్రారంభం



**కరీంనగర్‌రూరల్, జూన్ 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లోని ప్రాథమిక పాఠశాలలో భూభారతిపై రెవెన్యూ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రెవెన్యూ రూరల్ తాసిల్దార్ రాజేష్ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గ్రామంలోని రెవెన్యూ దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించి సమస్యలపై విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ ఐ వాస్తవిక్, కనుకరాజ్, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని**

**100రోజుల ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు**



**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** సమస్యాత్మక ప్రాంతాలలో రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి ఉంచామని, వర్షాకాలం లో ప్రధాన అంతర్గత రోడ్ల పనులను త్వరగతిన చేపడుతున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం 53 వ డివిజన్ విజయ గణపతి కాలనీ, మహాత్మా నగర్,హన్మంత రావు నగర్ లలో రూ.85 లక్షలతో 54 వ డివిజన్ సగర కాలనీలో రూ.33 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన 16 నెలలుగా నగరంలో ఉన్న ప్రధాన అంతర్గత రోడ్లను పూర్తి చేసుకున్నామని అన్నారు. ఎన్నికలలో ఈ డివిజన్ లలో తిరిగిన తరుణంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు.రెండు డివిజన్ లలో ఈ రోజు 1.05 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. సంబధిత అధికారులు నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నగర అభివృద్ధి, పరిశుభ్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం జూన్ 02 నుంచి సెప్టెంబర్ 10 వరకు చేపట్టిన 100 రోజుల అభివృద్ధి ప్రణాళిక, పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం, సహకారం కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం హన్మంతరావు నగర్ లో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి, దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు



**మేడ్చల్, జూన్ 3(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలోని చెక్పోస్ట్ నుండి మజీద్పూర్ వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందనే కథనాలకు మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ స్పందించారు. ఈ మేరకు కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీ ప్రధాన రహదారి పైన భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఆ గుంతలను మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ స్థానికులతో కలిసి గుంతలను పూడ్చి వాహనదారులకు తాత్కాలిక ఉపశమనం లభించేలా చేశారు. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు సీఐ హనుమాన్ గౌడ్ కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ గమ్య స్థానాలకు చేరుకోవడమే తమ లక్ష్యం అని అన్నారు. ఎవరు కూడా ప్రమాదలకు గురికాకుండా వాహనాలను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుధాకర్, స్వామి, బాలయ్య, నాగరాజు, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు**



**మేడ్చల్, జూన్ 3(నిఘా న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రైతు వేదికలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు సమక్షంలో విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా విత్తనాల స్వయం సమృద్ధి లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు రేగు రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త టి లావణ్య, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారిని అర్చన, మేడ్చల్ వ్యవసాయ విస్తరణ అధికారిని తేజస్విని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షుడు, రమణ రెడ్డి, పుదూర్ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, రామ కృష్ణ రెడ్డి, మురళి గౌడ్, హనుమంత రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డిఓ



**మనోహరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** భూ భారతి చట్టం అమలుకు వీలుగా, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామ స్థాయిలో సదస్సులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్రారెడ్డి మనోహరాబాద్ మండలంలోని పోతారం, వెల్దుర్తి మండలంలోని పెద్దపూర్ లలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ తరుణాన ప్రజలతో మాట్లాడి వారికి ఏర్పడిన భూ సమస్యలు తెలుసుకొని, ఏర్పడ్డ సమస్య పరిష్కారం జరిగేలా చూస్తామని తెలిపారు, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించి ప్రజలు, రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేస్తామని ఆర్.డి.ఓ తెలిపారు. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లడం జరుగుతుందన్నారు, ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులకు కేటాయించండి

**జోనల్ కమిషనర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్‌చెరు, జూన్ 3 (నిఘా న్యూస్):** బల్దియా పరిధిలోని భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని నూతన పారిశుద్ధ్య వాహనాలు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి. జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనులపై చర్చించారు. పారిశుద్ధ విభాగంలో దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఉద్యోగులు, చనిపోయిన వారి స్థానాల్లో నూతన ఉద్యోగులను నియమించాలని కోరారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్, వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయని, వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పూర్తయితే ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలకు ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య విభాగంలో వాహనాల కొరత మూలంగా చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతోందని, వెంటనే నూతన వాహనాలతో పాటు మినీ టిప్పర్లు, నిచ్చెనులతో కూడిన వాహనాలను కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్, త్వరలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ ఈ శంకర్ నాయక్, డి ఈ నరేందర్, దేవేందర్, ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**దేవన్నపేట, జూన్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ పిలుపునిచ్చారు. మంగళవారం దేవన్నపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సును మండల రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి తహసిల్దార్ చల్లా ప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 3 తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 20 వరకు జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని వారికున్న తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. తమ వ్యక్తిగత భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని రసీదు తీసుకోవాలని కోరారు. ఈ సదావకాశాన్ని రైతులు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిప్యూటి తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫజిల్, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, నాయకులు బాపురెడ్డి, పొలెపల్లి రవి, వీరస్వామి, రైతులు ఓదేలు, తిరుపతి, బుచ్చిరెడ్డి, రాజు, రవిందర్, సాయి,సత్యం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోరీ లపై ఫోకస్ పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీల నియంత్రణపై ప్రతి పోలీస్ అధికారి నజర్ పెట్టాలని వరంగల్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆస్తి నేరాలపై సమీక్షా జరిపారు. ఇందులో ప్రధానంగా పెండింగ్ చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్, సోమ్ము రికవరీ, పెండింగ్ లో వున్న చోరీ కేసులు, నిందితుల అరెస్ట్ పై సీపీ సమీక్ష జరపడం తో పాటు, సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న ఇతర కేసులపై సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకై సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయడంతో సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగహన కల్పించాలని.

నేరాలకు సంబంధించి అధికారులు దర్యాప్తు సమయంలో టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టాలని, చోరీలపై




పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా వాహనాల చోరీలకు సంబంధించి వాహనాలను ఇంటిలో పార్కింగ్ చేసుకోనే విధంగా ప్రజలకు సూచించాలని సీపీ తెలియజేసారు. రాబోవు బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని మూగజీవాల రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టడం పాటు, పండుగ వేళ దర్గాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని. వరంగల్ కు వున్న కీర్తి ప్రతిష్టలకు తగ్గట్లుగా పోలీసింగ్ వుండాలి. ప్రతి పోలీస్ బేసిక్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గోన్నారు.

# జిన్నారంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు :**

**ఎమ్మెల్యే జిఎంఆర్**



**జిన్నారం, జూన్ 3 (నిఘా న్యూస్):** నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్ హౌస్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందని అన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపాలిటీల బాలాపూర్ లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీ బీరప్ప పండుగను జరుపుకుంటున్న బాలాపూర్ కురుమ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

– బాలాపూర్, జూన్ 3 (నిఘా న్యూస్):

# గోవధ నివారణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**గోమాతను రక్షించుకోవడం అందరి బాధ్యత**




**ఇల్లందు, జూన్ 3 (నిఘా న్యూస్):** రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని గోవులను అక్రమంగా వధించడం పట్ల కటిన చర్యలు చేపట్టాలని కోరుతూ హిందూ సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేస్తూ స్తానిక తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్,పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల ఐక్యవేదిక మాట్లాడుతూ పంట చేలు దున్ని పనిచేసే గోమాత పంటి కిందికి వస్తుంది తల్లి లాంటి గోమాతను రక్షించుకోవడం మనందరి బాధ్యత. బక్రీద్ పండుగ సందర్భంగానే కాకుండా సాధారణంగా కూడా పట్టణంలోని సుభాష్ నగర్, 2వ నంబర్ బస్తీ,హరిజన బస్తీ, సాయిబాబా గుడి సమీపంలో గోవధ జరుగుతున్నందున అట్టి వారికి ఏ విధమైన అనుమతులు ఉన్నాయో పరిశీలన జరిపి, అక్రమంగా వదిస్తున్న వారిపై కఠిన చర్యలు,చట్టాన్ని ఉపయోగించాలని కోరగా అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. అందుకు ఐక్య వేదిక తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ డీకే శ్రీనివాస్, జయప్రకాష్, బాలకృష్ణ, నరసింహారెడ్డి, సందీప్, శ్రీకాంత్, రాహుల్ కొలారియా, శివ కుమార్, సుచిత్ర, ఊసకోయలరాజేశ్వర్ రావు, దోమల మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.రవీందర్ యాదవ్**



**తాండూరు, జూన్ 3 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, క్షయ వ్యాధి లక్షణాలను ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. యాలాల మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ రుబియా నాజ్ ఆధ్వర్యంలో టీబీ ముక్త అభియాన్ లో భాగంగా యాలాల మండల పరిధిలోని అగ్గనూరు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సందర్శించి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 310 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్షయ వ్యాధి సంక్రమించిన కానీ ప్రజలు భయపడవలసిన అవసరం లేదని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో పీ.హెచ్.ఎన్ విజయ సుశీల, సూపర్వైజర్ శోభారాణి, పల్లె దవాఖానా డాక్టర్ భువనేశ్వరి, ఎం.ఎల్.హెచ్. పి.వైష్ణవి, టీబీ సూపర్వైజర్ రహత్ అలీ, ఏఎన్ఎం వీరమణి, రోజారమణి, ఆశా కార్యకర్తలు సువర్ణ, అన్నపూర్ణ, విజయలక్ష్మి, వీరమణి దస్తమ్మ పాల్గొన్నారు.

# సైకిల్ తొక్కడం దినచర్యలో భాగం కావాలి



**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** ప్రతి ఏటా జూన్ 3న నిర్వహించే ప్రపంచ సైకిల్ దినోత్యవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ సైకిల్ తోక్కడం వల్ల ఆరోగ్య పరంగా పర్యావరణ పరంగాను అనేక ఉపయోగాలు ఉన్నందున ప్రతి ఒక్కరు మరి ముఖ్యముగా యువత సైక్లింగ్ ను ఒక ప్యాషన్ గా అలవర్చుకోవాలన్నారు ప్రతి రోజు సైకిల్ తొక్కడం వల్ల గుండే కండరాలను బలోపేతం చేస్తూ రక్త ప్రసరణ మెరుగుపరుస్తూ శరీరంలో కొవ్వును కరిగిస్తూ కీళ్ల కదలికలను మెరుగుపరిచి రోగ నిరోధక శక్తిని పెంచుతూ మెదడు పనితీరును మెరుగుపరుచుతూ నిత్యం ఆరోగ్యవంతులుగా ఉండుటకు ప్రతి ఒక్కరు రోజు సైకిల్ తొక్కడము దిన చర్యలో భాగస్వామ్యం చేసుకోని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు.



ఆలేరు దుర్గామాత ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ నీలం వెంకటస్వామి తునికి దశరథ తదితరులు పాల్గొన్నారు.

- ఆలేరు, జూన్ 3 (నిఘా న్యూస్):

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 3(నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సును మంగళవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ, పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలకు సంబంధించి 236 మంది లబ్దిదారులకు సుమారు 2కోట్ల 36 లక్షల 27వేల 376 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజి జెడ్పీటీసీ బింగి దేవదాసు గౌడ్, మాజి ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోండి

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని కాసింపూర్ గ్రామంలో ఐ.కె.పి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున మండల పరిధిలోని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాసిం పూర్ గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు మంగమ్మ, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ




**అశ్వారావుపేట, జూన్ 3 (నిఘా న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సిహెచ్వి రామకృష్ణ సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా అశ్వారావుపేట మండలంలో గుంటిమడుగు, నందిపాడు గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు రైతుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిహెచ్వి రామకృష్ణ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పద్మ, కృష్ణ,ఎలక్షన్ డిటి హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్లు చైతన్య,లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ రాము, చైన్ మెన్ సన్యాసి, వీఆర్ఏ రాము, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పీహెచ్ సీలో క్యాన్సర్ పరీక్షలు ప్రారంభం

**అల్వాల్, జూన్ 3 (నిఘా న్యూస్):** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేడియేషన్ లేకుండా రొమ్ము క్యాన్సర్, కార్వికల్ క్యాన్సర్ ను తెలుసుకునే అత్యాధునిక స్క్రీనింగ్ ఇనిషియేటివ్ మిషన్, అదే విధంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీహబ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు హజరై ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ సంస్థం వారి (సీఆర్ఎస్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ సర్వీసెస్ నిధులు ద్వారా మహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఈ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమ గౌరీ, డిప్యూటీ డాక్టర్ శోభ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీజీఎం బద్రీనాథ్, కైలాష్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, మంకెన శ్రీనివాస్ రెడ్డి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, బి ఆర్ ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి




**శామీర్‌పేట, జూన్ 3 (నిఘా న్యూస్):** భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, ఫీర్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు.

ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ఐలు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ వార్ల విగ్రహ ప్రతిష్ఠ



**మహేశ్వరం, జూన్ 3(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని మీర్కాన్‌పేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కావలసిన సౌకర్యాల పరంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామస్తుల అభ్యర్థనలపై స్పందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతామని తెలిపారు. అమ్మవారి దయతో ఈ సంవత్సరం వర్షాలు కురిసే సమృద్ధిగా పంటలు పండాలని కోరుకున్నారు. రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పిఏసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ స్థానిక మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహ రెడ్డి, స్థానిక మాజీ ఎంపీటీసీ కాకి రాములు, ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సురసాని శేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఢిల్లీ గణేష్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, ఎస్సీ సెల్ సామయ్య,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, ఉద్యమకారుడు కాకి నర్సింహ, సీనియర్ నాయకుడు సురసాని సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి బర్కం వెంకటేష్, యూత్ నాయకుడు గొర్రెంకల రామకృష్ణ, గ్రామ అధ్యక్షుడు కాసోజు శివప్రసాద్ చారి, నాయకులు శంకరి తిరుపతయ్య, ఢిల్లీ పాండు,అంజయ్య,బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**ఆలేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య పాల్గొన్నారు. రాష్ట్ర సాధన కోసం అమరవీరుల స్థూపం వద్ద పూలమాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందన స్వీకరించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జనగామ జిల్లాలో చేసిన అభివృద్ధి సంక్షేమపై సందేశం అని జనగామ జిల్లా ప్రజలకు అందజేశారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అధికారులకు నిర్వహించిన క్రీడా పోటీలకు సంబంధించిన బహుమతులను అందజేశారు. అదే విధంగా సీఎం కప్పులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురికి ఇందిరమ్మ ఇల్లు సంబంధించిన ఉత్తర్వులను పట్టాలను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలను కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. ఆ తర్వాత ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుచున్న విచ్చేసిన జిల్లా ప్రజలకు సమర యోధులకు అధికారులకు అనధికారులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆరు దశాబ్దాల పోరాటం ఆ త్యాగాల పలంగా 2014ను జూన్ 2న 29వ రాష్ట్ర తెలంగాణ ఏర్పడింది రాష్ట్రవ్యాప్తంగా కాదు ప్రపంచ నలుమూలలో ఉన్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోని ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైసింగ్ 20 47 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగంలో ఆదర్శవంతమైన లక్ష్యానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యా శాఖ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.




జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్‌లో ముందస్తు వర్షాకాలం శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈనెల మూడవ తేదీ నుంచి 25వ తేదీ వరకు అధికారులు సర్కిల్లో ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఒక్కో డివిజన్ లో మూడు రోజులపాటు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పక్క వార్డుల నుంచి సిబ్బందిని రప్పించి చెత్తాచెదారాన్ని, చెట్ల కొమ్మలను తరలించడం జరుగుతుంది. తద్వారా వర్షాకాలం పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హిమాయత్ నగర్ డివిజన్ లో నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్ లో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

- హిమాయత్‌నగర్, జూన్ 3(నిఘా న్యూస్)

## జూన్ 5న పర్యావరణంపై అవగాహన సదస్సులు

### గోడ పత్రికను విడుదల చేసిన అదనపు కలెక్టర్



**శామీర్‌పేట, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరము ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగా జూన్ 5న పర్యావరణం పైన ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా ఈ సంవత్సరము మేడ్చల్ మల్కాజ్గిరి అదనపు జిల్లా కలెక్టర్ ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి. విజయేందర్ రెడ్డి, ఎడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), జేఎల్బి హరిప్రియ, (డి ఆర్ ఓ) జిల్లా రెవిన్యూ అధికారి, (ఏవో) శ్రీ రామ్మోహన్, (ఎ ఈ ఎస్) సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య పాల్గొన్నారు.

## సే నో టూ ప్లాస్టిక్ పోస్టర్ విడుదల చేసిన మంత్రి




**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పీసీబీ పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతల పల్లిలో వార్డుల పునర్విభజన

### అభ్యంతరాలను ఆహ్వానించిన అధికారులు



**శామీర్‌పేట, జూన్ 3 (నిఘా న్యూస్):** మూడుచింతలపల్లి పురపాలక సంఘం వార్డుల పునర్విభజనలో భాగంగా మొత్తం 24 వార్డులుగా డ్రాఫ్ట్ ప్రతి పాదనలు తయారు చేసి మూడు చింతలపల్లి పురపాలక సంఘం నోటీస్ బోర్డు యందు ప్రకటించారు. ఈ విషయంపై ప్రజల అభ్యంతరాలను అధికారులు ఆహ్వానించారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

## నేరేడ్ మెట్‌లో ప్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్

**మల్కాజిగిరి, జూన్ 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళ వారం మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ డివిజన్‌లో 'ప్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్' ముందస్తు వర్షాకాలం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి.రాజు, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ హజరై నేరేడ్మెట్ డంపింగ్ యార్డ్, తహసిల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాలను సిబ్బందిచేత పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జి.రాజు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ముందస్తుగా రోడ్లకు ఇరువైపులా ఇసుక, మట్టి చేరకుండా, భూగర్భ డ్రైనేజీ నాలాలో మట్టి పేరుకొని పోకుండా, పేరుకుని పోయిన చెత్తాచెదారం తొలగించుట పబ్లిక్ ప్లేసెస్ వద్ద, పార్కుల వద్ద పారిశుద్ధ్యం చర్యలు చేపడుతున్నామని తెలిపా రు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్ర మం ద్వారా వార్డులోని వివిధ ప్రాంతాలలో పేరుకు పోయిన చెత్తచెదారాలను తొలగిస్తామన్నారు. ఇందుకు తేదీ 3,4,5లలో సామూహిక గ్యాంగ్ వర్క్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రోడ్ల పైన భవన నిర్మాణ వ్యర్థ శిధిలా లను వేసినట్లయితే రూ 25 వేలు జరిమానా విధించను న్నట్లు చెప్పారు. రోడ్ల పైన, కాలనీలలోని ఓపెన్ ప్లాట్లలో మట్టి కుప్పలు వేస్తే వర్షా కాలంలో అట్టి మట్టి డ్రైనేజీలోకి, చెరువులు, కుంటల లోకి కొట్టుకొని పోవుట వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. భవన నిర్మాణ శిధిలాలు తొలగించు టకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 120 1159 వారికి తెలియ జేస్తే మీ



భవన నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తారని ఆయన చెప్పారు. విచ్చలవిడిగా భవన వ్యర్థాలను వేస్తే వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుందన్నారు. వర్షాకాలంలో చెరువులో కుంటలకు వెళ్తుందన్నారు. పట్టణమంతా అపరిశుభ్రంగా కనిపిస్తున్నదని, ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. నిర్మాణాలు చేపట్టేవారు,భవననిర్మాణ వ్యర్థ శిధిలాలను తొలగించు టకు సి అండ్ డి కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వారి ద్వారా వ్యర్థాలను తొలగించుకొని పట్టణ పరిశుభ్రతకు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్, బాలమణి, రాజేశ్వరి, ఎస్ఎఫ్ఏ, జాన్సుందర్, యాదగిరి, శానిటరీ జవాన్ పాల్గొన్నారు.



## జిల్లా వైద్యాధికారికి ప్రశంసా పత్రం

**వికారాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటరమణకు ఆరు నెలల క్రితం రాష్ట్ర వైద్యశాఖ ఉన్నతాధికారులు వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా బాధ్యతలు అప్పగించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ తన విధులను నిర్వహిస్తుండడంతోపాటు, జిల్లా కార్యాలయ పరిపాలన విభాగాన్ని సక్రమంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం, ఆరోగ్య కార్యక్రమాలలో పురోగతి సాధించడం ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా పాలన అధికారి ప్రతిక్ జైన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ కు ఉత్తమ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా ప్రశంసా పత్రాన్ని సిద్ధం చేసి స్పీకర్ గడ్డం ప్రసాద్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణకు ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేల, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.



## మ్యాన్ హెూల్‌ను సరి చేయండి

**అంబర్‌పేట, జూన్ 3(నిఘా న్యూస్):** గోల్నాక చౌరస్తాలో ప్రధాన రహదారిపై జలమండలికి సంబంధించిన మ్యాన్ హెూల్ ప్రమాదభూరితంగా మారింది. రోడ్డుకు సమాంతరంగా ఉండాల్సిన మ్యాన్ హెూల్ భూమిలో కూరుకుపోయింది. దీంతో అక్కడ గోతి ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రధానంగా చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు ఈ మ్యాన్ హెూల్ గోతిలో పడి తీవ్ర గాయాల పాలవుతున్నారని వారు తెలిపారు. ప్రతిరోజు ఇక్కడ రెండు మూడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. ఈ విషయమై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తే ట్రాఫిక్ పోలీసులు పర్మిషన్ ఇవ్వడంలేదని, అందువలన ఇక్కడ పనిచేయలేక పోతున్నామని అంటున్నారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా జలమండలి, ట్రాఫిక్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి పాడైపోయిన మ్యాన్ హెూల్ కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### మండల వైద్యారోగ్య అధికారిణి డాక్టర్ మేఘన



**వికారాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** కుటుంబ పోషణతో పాటు మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ మేఘన వెల్లడించారు. కోట్పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా ఆరోగ్య క్లినిక్ లో డాక్టర్ మేఘన మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఆశా డే ను పురస్కరించుకుని ఆరోగ్య కార్యకర్తలతో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతుంది కనుక వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను ప్రజలకు వివరంగా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన మహిళలు కుటుంబ నియంత్రణ పాటించే విధంగా కృషి చేయాలన్నారు. ఆశా డే కార్యక్రమంలో సిహెచ్ఓ ఖయ్యూం, హెచ్ ఈ ఓ రవీందర్ ఉన్నారు.

## పసుపులేటికి శుభాకాంక్షల వెల్లువ



**తిరుపతి, జూన్ 3 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్నటువంటి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు హరి ప్రసాద్ వీరాభిమాని చంద్రశేఖర్ (చందు)ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారని ఆ ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో తిరుపతి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవిని కల్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సింగాలగుంట చందు తెలిపారు.

# రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

### మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి



**కేశంపేట, జూన్ 3(నిఘా న్యూస్):** రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి వివరించారు. కేశంపేట మండల. పరిధిలోని భోదునంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల అర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కేశంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులాల సెక్రటరీని తక్షణమే తొలగించండి

### ఎమ్ఆర్ పిఎస్ టి విల్సన్ మాదిగ



**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళితుల అభ్యున్నతి కోసం ముందుకు సాగుతూ ఎస్సీ గురుకులాలు దేవాలయం లాగా వుండాలని చెప్పారు. కానీ ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి ఒక ఐఏఎస్ అధికారిని అయి ఉండి దళిత విద్యార్థులపై అనుచితమైన మాటలు మాటలాడటం కుల అహంకారంగా భావించాల్సిన అవసరం ఉంది. కానీ ఇటువంటి కులహంకార అధికారుల వలన ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి వర్షిని మాట్లాడిన మాటలు గమనిస్తే విద్యార్థులు లే వారి టాయిలెట్లు కడిగితే తప్పేంటి అనే మాట ఏంతో విషపూరిత మాటలు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే వారిని తొలగించండి .వారి మీద రాష్ట్ర ఉన్నత పోలీస్ శాఖకేసును సుమోటోగా తీసుకొని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విచారణ జరిపి తక్షణమే విధుల నుంచి తొలగించాలి గురుకులాల సెక్రటరీ పోస్టును అర్హులైన దళిత అధికారిని వెంటనే నియమించాలి అప్పుడే దళిత బిడ్డలకు న్యాయం జరుగుతుంది. స్వేచ్ఛగా చదువుకునే వెసులు బాటు అందుతుందని మాదిగ రాజకీయ పోరాట సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పండుగ నాటికి బతుకమ్మ కుంట సిద్ధం

### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



**అంబర్‌పేట, జూన్ 3(నిఘా న్యూస్):** వచ్చే బతుకమ్మ పండుగ నాటికి అంబర్ పేట బతుకమ్మ కుంట సిద్ధమవుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. బతుకమ్మకుంటలో జరుగుతున్న కుంట పునరుద్ధరణ పనులను మంగళవారం కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డితో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కుంటలో చేపడుతున్న పునరుద్ధరణ పనులపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానంగా కుంట లోపలకు డ్రైనేజీ వాటర్ రాకుండా తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. కుంట చుట్టూ తిరుగుతూ పనులను పరిశీలించారు. ఇంకా ఏఏ పనులు చేయబోతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు ఒక కమ్యూనిటిహాల్‌కు స్థలం కేటాయించాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నందనవనం వైపు కమ్యూనిటిహాల్ కావాలని కోరారు. దాన్ని పరిశీలిస్తానని కమిషనర్ చెప్పారు. తమ బస్తీలను ముంపు సమస్య లేకుండా చూడాలన్నారు. తమ కాలనీలో నెలకొంటున్న వరద ముంపు సమస్య పరిష్కరించాలని వైభవ్ నగర్ కాలనీ వాసులు కమిషనర్ కోరారు. అక్కడున్న అరవై ఫీట్ల రోడ్డును పునరుద్ధరించాలని వినతిపత్రం సమర్పించారు. అందరి అభిప్రాయాల మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

# పద్మావతి పురంలో టీడీపీ నేత భూ కబ్జాలు




### వైసీపీ తిరుపతి నేతల ఆరోపణలు

**తిరుపతి, జూన్ 3(నిఘా న్యూస్):** పద్మావతి పురం మాజీ సర్పంచ్, టీడీపీ నేత గణపతి నాయుడు భూ కబ్జాలు చూస్తుంటే మాకే భయం వేస్తోందని వైసీపీ తిరుపతి రూరల్ నేతలు చిన్నియాదవ్, కేశవులు, మునీశ్వరరెడ్డి, పలువురు వైసీపీ నేతలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ, ప్రస్తుత టీడీపీ హయాంలో ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడుతూ రూ. కోట్లు సంపాదించి రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మొత్తం మీద గణపతి నాయుడికి సెటిల్ మెంట్ల గణపతి అన్న పేరును కూడా తెచ్చుకున్నాడని విమర్శించారు. ఇలా తప్పులు మీద తప్పులు చేసి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్ని యాదవ్, కేశవులు, మల్లారపు వాసు, మునీశ్వర్ రెడ్డి, మూలం చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థలో సమూల సంస్కరణలు

### మనుషులకు ఆధార్ లాగ భూములకు భూధార్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఎర్రుపాలె, జూన్ 3(నిఘా న్యూస్):** దేశానికి మాణిక్యం వంటి పథకం భూభారతి అని దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో తిరిగి ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంగళవారం ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు.రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామని అన్నారు.మనుషులకు ఆధార్ నంబర్ లాగా భూములకు భూధార్ నంబర్ అనే ఏకైక గుర్తింపు సంఖ్యను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు.ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా,పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని ఆయన ఆరోపించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని, ఇందులో సాదాబైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.మ్మం జిల్లాలో బోనకల్లు,నేలకొండపల్లి వంటి మండలాల్లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించారు. ఎర్రపాలెం సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి.. భూధార్ వ్యవస్థ రైతులకు భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాందిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని, అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ ద్వారా వీటిని పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం రైతులకు న్యాయం చేయడంతో పాటు, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకొస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.



నల్లకుంట డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ లైన్, బాలాజీ స్వీట్ హౌస్ గల్లీ తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సివరేజ్ పైప్ లైన్ పనులను మంగళవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ అమృతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

- అంబర్‌పేట, జూన్ 3 (నిఘా న్యూస్):

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన కాంగ్రెస్ నేతలు



**బోడుప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ముఖ్య అతిథులు మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్, కమిషనర్ శైలజ కలిసి లబ్ధిదారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీల చైర్మన్లు, సభ్యులు, 21 డివిజన్ కమిటీ సభ్యులు ఎలిగోండయ్య, జ్ఞానేశ్వర్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో హరీష్ రావు జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**తూప్రాన్, జూన్ 3 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ వద్ద మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను జరిపారు. ఇందులో భాగంగా మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బాబుల్ రెడ్డి హాజరైనారు. ముఖ్యంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగులతో తీర్చిదించిన ఘనత మాజీ మంత్రి హరీష్ దేనన్నారు. ఇప్పుదున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని నిర్దేశించిన సమయంలో అమలుపరచక చతికిల పడిందన్నారు. సలాక రాజేశ్వర్ శర్మ, దుర్గారెడ్డి, సత్య లింగం, వెంకట్ గౌడ్, ఎర్రుల లక్ష్మణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్మరి శ్రీధర్, మామిండ్ల అనిల్, ప్రవీణ్ రెడ్డి, బాలరాజు, లంబ రాజు యాదవ్, నాగేందర్ రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు.

## నేరేడ్మెట్‌లో వివాహిత అదృశ్యం



**మల్కాజిగిరి, జూన్ 3 (నిఘా న్యూస్):** ఇంట్లో నుండి బయటకు వెళ్లి పోయిన గృహిణి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్ మెట్ కాకతీయ నగర్ కు చెందిన నేనావత్ రాములు నాయ క్, నేనావత్ కౌశల్య (52) భార్యా భర్తలు. మే 25 తేదిన నేనావత్ కౌశల్య తన కొడుకు వినోద్ కుమార్ తో గొడవ పడింది. దీంతో ఆమె ఇంటి నుండి వెళ్లి పోయింది. ఎంతకీ ఆమె తిరిగి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం తమ బంధువుల ఇళ్ళలో వాకబు చేసిన ఫలితం లేదు.దీంతో బాధితుడు నేనావత్ రాములు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్ మెట్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆమె ఆచూకీ తెలిస్తే నేరేడ్ మెట్ పిఎస్ కు తెలిపాలని ఎస్ ఐ శ్రీనివాస్ రావు కోరారు.

## ఒక్క అడుగు మార్పు కార్యాచరణలో కట్టు కాలువ శుద్ధికరణ



**తూప్రాన్, జూన్3 (నిఘా న్యూస్):** వంద రోజుల శుదీకరణ ప్రణాళికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాస యోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ, అనుకూలత పట్టణాల అభివృద్ధి పరచే కార్యక్రమం ప్రారంభించారు. పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించే సదుద్దేశంతో తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మంగళవారం శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఏ నిర్దేశించిన 2వ ఆక్టివిటీలో భాగంగా మున్సిపల్ లోని 1, 3, 12వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి నేతృత్వంలో వర్షాకాలం రానుండగా వరదలను నివారించుటకు గాను డ్రైనేజీ లోని చెత్తా చెదారన్ని, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో శుభ్రం చేశారు. ఇందులో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, మున్సిపల్ ఆఫీసర్స్ ఉన్నారు.

# మానవీయ కోణంలో భూ సమస్యల పరిష్కారం





- రైతులు ప్రతీ చిన్న భూ సమస్యను పరిష్కరించు కోవచ్చు
- రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, మే 3 (నిఘా న్యూస్):** రైతుల ప్రతి భూ సమస్యలను భూ భారతి రేవన్యూ సదస్సు లో పరిష్కారించు కోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. భూ భారతి రెవిన్యూ సదస్సు ఈశ్వరపురం గ్రామంలో టీ జీ ఐ సిసి చెర్మన్ కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూనూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలు నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. అందులో భాగంగా సంగా రెడ్డి మండలం ఈశ్వరపురం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈ రైతులు ఏ చిన్న, భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూ భారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. నేటి నుంచి 20 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మిగిలిన అన్ని మండలాల్లో" ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సదస్సులు నిర్వహిస్తాం అని, అన్ని రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్ కూడిన బృందం వెళ్లి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్క రిస్తుందన్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడుఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించా లన్నారు. భూ సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిష్కరించాని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం టీజీ ఐఐ చైర్మన్ నిర్మలా రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం అని, గతంలో ధరణితో రైతులు ఇబ్బంది పడ్డారని, కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరిగ రన్నారు. ముఖ్య మంత్రి మాట ప్రకారం అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని హామీలు అన్ని నెరవేరుస్తు న్నారని, 6 గ్యారంటీల అమలు తప్పకుండా చేస్తామ న్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఖాసిం బేగ్, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మేయర్ వెంకట్ రెడ్డి తదితరులు హాజరై ఆశీర్వదించారు.
– పీర్జాదిగూడ, జూన్ 3 (నిఘా న్యూస్):

## జూన్ 6న రేవంత్ బహిరంగ సభ

### తిరుమలాపూర్‌లో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఈనెల జూన్ 6వ తేదీన వస్తున్న సందర్భంగా తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలాన్ని అక్కడ జరిగే ఏర్పాట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు వీరు వెంట అదనపు కలెక్టర్ రెవిన్యూ వీరారెడ్డి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ భాస్కరరావు ఏసీబీ శ్రీనివాస్ నాయుడు సిఐ శంకర్ గౌడ్ సంబంధిత జిల్లా అధికారులు ఉన్నారు.

## లక్ష్మీ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పన

### మచ్చబొల్లారం కార్పోరేటర్ జితేంద్ర నాథ్



**అల్వాల్, జూన్ 3 (నిఘా న్యూస్):** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని గృహతార, శ్యామల లక్ష్మీ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తానని కార్పోరేటర్ జితేంద్ర నాథ్ అన్నారు. మంగళవారం ఆ కాలనీ వాసులు, కార్పొరేటర్ ను కలిసి సీసీ రోడ్లు, వాటర్, డ్రైనేజీ పైప్ లైన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ జితేంద్ర నాథ్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తెచ్చిన సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుడిమిల్ల మల్లి కార్జున్, శ్రీశైలం యాదవ్, నరేందర్ రెడ్డి, ఒఅల్లీ మల్లేష్, ఒ అసైఫుల్లా ఖాన్, గంగాధర్,అమీర్ ఖాన్, కవిత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్సుడ్‌లో పాగి శశాంక్ ప్రతిభ



**మధిర, జూన్ 3 (నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా ఉన్న కేంద్ర విద్యాసంస్థలైన ఐఐటి, ట్రిబుల్ ఐటీ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్ష ఫలితాలను కాన్పూర్ ఐఐటి సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షా ఫలితాల్లో పాగి శశాంక్ జాతీయస్థాయిలో క్యాటగిరి విభాగంలో ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారు. శశాంక్ 1 నుండి 10వ తరగతి వరకు మధిర శ్రీ చైతన్య పాఠశాలలో చదివారు. పదవ తరగతిలో 10 జిపిఎ సాధించి ప్రధమ ర్యాంకును పొందారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఖమ్మం న్యూ విజన్ కళాశాలలో పూర్తి చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో 1000కి 986 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇపి సెట్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. జేఈఈ అడ్వాన్సుడ్ లో ప్రతిభ కనపరిచిన శశాంక్ ని పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## నేడు తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రధానం

### హాజరు కానున్న ఎంపీ ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** ప్రముఖ స్వచ్ఛంద సేవకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ పూర్వ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ జన్మదిన జన్మదినం సందర్భంగా సావిత్రి సావిత్రిబాయి పూలే ఫౌండేషన్, తెలంగాణ పట్టభద్రుల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని నాయిని నరసింహారెడ్డి స్టీల్ బ్రిడ్జ్ 45వ పిల్లర్ వద్ద సిటీ కల్చర్ కల్చరల్ సెంటర్లో బుధవారం తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ ల కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తదితరులు హాజరు కానున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు సందర్భంగా తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర పై చర్చ గోష్టి ఉంటుందని సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ప్రెసిడెంట్ మీన, సీఈవో పరమేశ్వర్ ఈ సందర్భంగా తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు గాయని గాయకుల కచేరితో కార్యక్రమం మొదలవుతుందని, తెలంగాణ పాటలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## ఏడాది పాలనపై నేడు జనసేన సంబరాలు



**తిరుపతి, జూన్ 3(నిఘా న్యూస్):** వైసిపి అరాచక పాలనకు ముగింపు పలకడం తోపాటు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పడి ఏడాదైన సందర్భంగా పండుగలా వేడుకలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానంకు అనుగుణంగా బుధవారం ఉదయం ఎస్టీవీ నగర్‌లో ముగ్గుల పోటీ, సాయంత్రం ఎన్జీవో కాలనీలోని కార్యాలయం వద్ద దీపాలు వెలిగించడంతో పాటు టపాకాయలు కాల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ శుభ తరుణంలో వాకిళ్ళను రంగవల్లులతో అలంకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయాలని ఆయన కోరారు. అలాగే ముగ్గుల పోటీతో పాటు సాయంత్రం దీపాలు వెలిగించడం, టపాసులు కాల్చడాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఆనందాన్ని ప్రజలతో పంచు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైసీపీ వెన్నుపోటు దినోత్సవం కాకుండా గొడ్డలిపోటు దినోత్సవం నిర్వహిస్తే బాగుండేదన్నారు. ప్రజలని మోసం చేయడమే కాకుండా రాష్ట్రాన్ని లూటీ చేసిన వైసీపీకి ఎన్డీఏ కూటమి పాలనను విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు.



మూడు దశాబ్దాలుగా ఎంచుకున్న లక్ష్యం కోసం మడమ తిప్పకుండా పోరాడుతున్న ఉద్యమానికి దక్కిన గౌరవం మందకృష్ణ మాదిగ పద్మశ్రీ లభించడం అని ఎమ్మార్పీఎస్ నాయకులు వేముల చిన్న అభినందించారు.
– రామంతపూర్, జూన్ 3 (నిఘా న్యూస్):

## చిత్తారయ్య కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి



**అల్వాల్, జూన్ 3 (నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ లో సంపత్ చిత్తారయ్య కాలనీవాసుల ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి రెడ్డి వారి తోపాటు హెచ్.ఎం.డబ్ల్యు. ఎస్.ఎస్.బి. మేనేజర్ చారితో కలిసి పర్యటించారు. కాలనీలో మురుగు నీటి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరగా అవసరమైన చర్యలు తీసుకొని మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్, ఇమ్రాన్, సాజిద్, శోభన్, జావేద్, దేవేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ జె.ఇ.ఇ అడ్వాన్స్డ విజయోత్సవ ర్యాలీ



**తిరుపతి, జూన్ 3(నిఘా న్యూస్):** తిరుపతి ఎంఆర్ పల్లి నారాయణ కాలేజ్ వారు జేఈఈ అడ్వాన్స్డ విజయోత్సవ ర్యాలీలో వేల సంఖ్యలో విద్యార్థులు వాహనాలలో ఊరేగింపుగా నిర్వహించారు. జెఇఇ - అడ్వాన్స్డ్ 2025 ఓపెన్ కేటగిరీ అఫ్ అల్ ఇండియా 512 రాధ్యయల్ పాటూ మరెన్నో అత్యుత్తమ ర్యాంకులు సాధించి నందున. టాప్ ర్యాంకులు సాంధించిన విధ్యార్థులతో తిరుపతి నగరంలో విజయోత్సవ ర్యాతి విర్వహించారు. ఎం.ఆర్ పల్లె నారాయణ కలశాల నుండీ, బాలాజీ కాలనీ సర్కిల్ మునిసిపల్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా బారీ గా ర్యాలీ సాగింది. టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రజలు ఆసక్తిగా గమనించడం జరిగింది. డీజీఎం కొండలరావు,కోర్ డీన్ శ్రీసం సరా డీన్, అజీమ్ ఈఓ, ప్రిన్సిపాల్ నారాయణ అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది మరియు. విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలో వేలాదిగా పాల్గొన్నారు.

## అర్హులైన వారికే డబుల్ ఇండ్లు ఇవ్వాలి

### జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి





**ఘట్‌కేసర్, జూన్ 3 (నిఘా న్యూస్):** అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హరులైన వారికే అందజేయాలని ప్రతాప్సిం గారం మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కోరడంతో మంగళవారం వారిని వెంట తీసుకొని సెక్రటేరియట్ కు వెళ్లి మంత్రి శ్రీధర్ బాబును కలిసి అక్కడి సమస్యను వివరించి అర్హులైన వారికి న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని రోజులుగా ప్రతాపసింగారంలోని డబుల్ బెడ్ రూమ్ విషయంలో స్థానిక ప్రజలు అర్హులైన వారికి అందడం లేదని తీవ్రంగా ప్రభుత్వం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ప్రతాప సింగారం గ్రామ ప్రజలందరూ స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసానికి చేరుకొని వారి సమస్యలను వివరించారు అదే ప్రజలను సెక్రటేరియట్ తీసుకెళ్లి అక్కడి సమస్యలను స్థానిక ఇన్చార్జి మంత్రి అయినటువంటి శ్రీధర్ బాబును కలిసి సమస్యను వివరించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ లను అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద సంజీవరెడ్డి, ప్రతాప సింగారం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### భూ భారతి ద్వారా భూ సమస్యలను తీర్చుకోవాలి : వజ్రేష్ యాదవ్

**ఘట్‌కేసర్, జూన్ 3 (నిఘా న్యూస్):** భూ భారతి ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని తహసిల్దార్ , ఎదులాబాద్ గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలు చాలా పెరిగి పోయాయని వాటిని ఈ భూ భారతి సదస్సులో పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను దృష్టిలో ఉంచుకొని భూ తగాదాలతో ప్రజలు నాన్న అవస్థలు పడుతూ కొట్టుక చస్తున్నారని ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా అధికారులకు దరఖాస్తు పెట్టుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజల నుండి ఎలాంటి దరఖాస్తులు వచ్చిన వాటిని పరిశీలించి ఎక్కువ రోజులు పెండింగ్లో పెట్టకుండా వీలైనంత త్వరలో వారికి పరిష్కార మార్గాన్ని చూపాలని ఆయన అధికారులను కోరారు. భూ భారతి చట్టాన్ని ప్రజలకు చక్కగా వివరించి వారి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు భూ భారతి చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని చట్టం ద్వారా ప్రజలు వారికి ఉన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. ఏ ఒక్క అధికారికి నయా పైసా చెల్లించకుండా మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముల్లి పావని, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల యాదవ్, ప్రజలు, నాయకులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో డ్రగ్స్ దందాపై విచారణకు డిమాండ్



**సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హెూం మంత్రికి ఎంపీ గురుమూర్తి లేఖ**

**తిరుపతి, జూన్ 3(నిఘా న్యూస్):** తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఎంపీ గురుమూర్తి ప్రకటించారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను,ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు.ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కి లేఖ రాశారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా,తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతి భద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్‌షా కు లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు. అలాగే తనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు జాతీయ స్థాయిలోని అన్ని రకాల విచారణ సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ లేఖలు రాస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇలాంటి సంస్కార హీనమైన, తప్పుడు విధానాలతో తన మనోస్థైర్యాన్ని, పోరాట పటిమను దెబ్బతీయలేరని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జాల పాలు కానివ్వను

**అంబర్‌పేట తహసిల్దార్ అన్వర్ హుస్సేన్**



**అంబర్‌పేట, జూన్ 3(నిఘా న్యూస్):** మూసీ పరివాహక ప్రాంతంలో అంగుళం జాగా కూడా కబ్జా కానివ్వనని, అక్కడి బఫర్ జోన్ స్థలాల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్ పేట తహసిల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. మండలంలోని అలీ కేఫ్ కొత్త రోడ్లులోని మూసీ బఫర్ జోన్‌లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మట్టి పోసి చదును చేస్తున్నట్లు పలు వార్తా పత్రికల్లో వరుస కథనాలు రావడంతో మంగళవారం ఆయన తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించి స్థలాలను పరిశీలించారు. తమ స్థలం ఉందని అక్కడకు వచ్చిన కొందరిని రెవెన్యూ సిబ్బంది వెళ్లగొట్టారు. మూసీ బఫర్ జోన్‌లోని ఎవరిని రానివ్వనని తహసిల్దార్ తెలిపారు. వంద మీటర్ల వరకు బఫర్ జోన్ నిర్ణయించడం జరిగిందని ఆయన వెల్లడించారు. బఫర్ జోన్‌లోని స్థలాల జోలికి వస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు. ప్రస్తుతం పోసిన మట్టిని తవ్విస్తున్నామని తెలిపారు. బఫర్ జోన్ స్థలాలలోకి వాహనాలు వెళ్లకుండా గుంతలు తవ్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## పీడ విరగడైన ఏడాది

**తిరుపతిలో జనసేన పోస్టర్ ఆవిష్కరణ**




**తిరుపతి, జూన్ 3(నిఘా న్యూస్):** రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది అయిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతిలో ఆ పార్టీ నేతలతో కలిసి మంగళవారం రాజారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిరంతరం కష్టపడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడం చూసి జగన్ మెహన్ రెడ్డి ఓర్వలేక పోతున్నాడన్నారు.తల్లిని, చెల్లిని మీపార్టీ నుంచి గెంటేసి వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిపై జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సూచనల మేరకు.. సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంనా, రాష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీకగా ఈ నెల 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి – దీపావళి కలబోసిన వేడుకలను పెద్ద ఎత్తున చేసుకుందాంమని నగర అధ్యక్షుడు రాజారెడ్డి జనశ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ ముఖ్య నేతలు, జనసైనికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థలో సమూల సంస్కరణలు

**మనుషులకు ఆధార్ లాగ భూములకు భూధార్**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**ఎర్రుపాలె, జూన్ 3(నిఘా న్యూస్):** దేశానికి మాణిక్యం వంటి పథకం భూభారతి అని దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో తిరిగి ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంగళవారం ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం–2025ను అమలు చేస్తున్నామని అన్నారు.మనుషులకు ఆధార్ నంబర్ లాగా భూములకు భూధార్ నంబర్ అనే ఏకైక గుర్తింపు సంఖ్యను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని ఆయన ఆరోపించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను జూన్3 నుంచి 20వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని, ఇందులో సాదాబైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.మ్మం జిల్లాలో బోనకల్లు,నేలకొండపల్లి వంటి మండలాల్లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించారు. ఎర్రపాలెం సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి.. భూధార్ వ్యవస్థ రైతులకు భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాందిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చుని, అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ ద్వారా వీటిని పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం రైతులకు న్యాయం చేయడంతో పాటు, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకొస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

## ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా ఉమ్మడి ఖమ్మం ఎదగాలి

- ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి
- వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల



**దమ్మపేట, జూన్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ ఫామ్ పంట హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుం బిగించారు. మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించండి అంటూ మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్య పోవాలన్నారు. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తుకు రైతుకు స్థిర ఆదాయం పంటగా మారాలని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించి వివరించాలని ముఖ్యంగా 25–30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్ టర్మ్ పంట అని తెలియ జేయాలని, ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి, నీటి వినియోగం, వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం, ప్రభుత్వ ప్రోత్సాహం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు రైతులను నేరుగా కలుసుకొని వారిని పామాయిల్ పంట సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, పామాయిల్ పంట గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, యర్ర వసంతరావు, కోటగిరి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బోధనలే మానవాళికి మార్గదర్శనం

**ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



**కర్నూలు, జూన్ 3 (నిఘా న్యూస్):** మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు, ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామంలోని శ్రీ కొండ మాధవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఐకమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేనని ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. తదనంతరం ధార్మిక ప్రవచకులు బత్తల సుంకయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను తన్మయపరిచినది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టీ.సీ.ఎన్. శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంగం అధ్యక్షులు గడ్డం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు కె. మురళి, మాల రాజు, మొండి పెద్ద మాదన్న, మూకి నాగేంద్ర, పూజారి మాదన్న, మాల పెద్దయ్య, మూలింటి మాదన్న, గుర్రాల లక్ష్మన్న, పాల్గొన్నారు. వడ్డె తిమ్మప్ప,దుమ్ము హనుమంతు,శ్రీ శివయోగి సిద్ధరంగ లింగేశ్వర శివాచార్య స్వామి శిష్య బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లీ సోనియా గాంధీ




**హబ్సిగూడ, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ హబ్సిగూడా చౌరస్తాలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగామేడ్చల్ – మల్కాజిగిరి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుండెలో పెట్టుకొని చూస్తారని తెలంగాణ ప్రజల తరుపున కృతజ్ఞతలు,తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి ,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ,ప్రధాన కార్యదర్శి దర్మేందర్ నాయక్, వెల్లిగుట్ట డైరెక్టర్ మురళి ముదిరాజ్, హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, ఎస్ సి. సెల్ సొలొమాన్ బాబు,నర్సింగ్ రావు,సుధాకర్, హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ,శ్రీ రామ మందిరం టెంపుల్ డైరెక్టర్ ధర్మ రాజ్, భాను, రాజు, విశాల్, సాయి కిరణ్,భాస్కర్, అశోక్ తదితరలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ ను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్, జెట్టా కిషోర్, నిరంజనా చారి చిలుకా నగర్ డివిజన్ నాయకులు కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ నాయకులు పాల్గొన్నారు.

**– ఉప్పల్, జూన్ 3(నిఘా న్యూస్):**

## కరెంటు తీగలపై పడి నెమలి మృతి

**ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన పెబ్బేరు పోలీసులు**




**పెబ్బేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** కరెంటు తీగలపై పడి చనిపోయిన జాతీయ పక్షి నెమలిని స్థానికుల సమాచారం ద్వారా పెబ్బేరు పోలీసులు ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. పెబ్బేరు పట్టణంలోని మంగళవారం పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మజీద్ ముందుపై నుండి ఒక నెమలి కరెంటు తీగలపై పడి నెమలి చనిపోయి ఉంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కానిస్టేబుల్ వెంకట్రాములు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా బాడ్మింటన్ పోటీలు




**శేరిలింగంపల్లి, జూన్ 3 (నిఘా న్యూస్):** కొండాపూర్ లోని ఏ జోన్ బాడ్మింటన్ అకాడమీలో వికారాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. బీఏ వీడి జిల్లా అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి యు వి ఎన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ విజేతలకు పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. టోర్నమెంట్లో వివిధ ప్రాంతాలకు చెందిన 265 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలను మరిన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com